**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 31.10.2018.**

# <u>రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ ఐక్యత దినోత్సవం) సందర్భంగా సమైఖ్యతా మార్చ్ ఫాస్ట్ నిర్వహించిన విజయవాడ పోలీస్ శాఖ</u>

దేశ సమైఖ్యతను మరియు సమగ్రతను చాటిచెప్పిన స్వాతంత్ర్య సంగ్రామ యోధుడు, దేశ ఐక్యతా వాది మరియు భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ది. 31. 10. 2018ను రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ ఐక్యత దినోత్సవం) సందర్భంగా విజయవాడ ఆర్మ్‌డ్ గ్రౌండ్ నుండి నిర్వహించిన మార్చ్ ఫాస్ట్‌ను విజయవాడ అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్ గారు ఉదయం మరియు సాయంత్రం ఈ కర్యక్రమాన్ని జండా ఊపి ప్రారంభించడం జరిగింది.

ఉదయం జరిగిన కార్యక్రమం బందర్‌రోడ్డు సిటీ ఆర్మ్‌డ్ గ్రౌండ్ వద్ద నుండి పోలీస్ కంట్రోల్ రూమ్ వరకు మరియు సాయంత్రం జరిగిన కార్యక్రమం బందర్‌రోడ్డు సిటీ ఆర్మ్‌డ్ గ్రౌండ్ నుండి డి.వి మేనార్ వరకు మార్చ్‌ఫాస్ట్ సాగింది. ఈ మార్చ్‌ఫాస్ట్‌లో విజయవాడ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొని ఏక్తా దివాస్ సందర్భంగా దేశ సమైఖ్యతను గుర్తు చేస్తూ మార్చ్‌ఫాస్ట్ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో దేశ సమైఖ్యతను తెలియజేస్తూ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయవాడ అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, సిఎస్‌డబ్ల్యూ డిసిపి శ్రీమతి ఉదయరాణి ఐపిఎస్, ఏడిసిపి అడ్మిన్ శ్రీ శ్రీనివాస్ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --